# ముక్కకోటుకు—చెప్పుదెబ్బ

## కప్పగంతుల మల్లిఖార్జునరావు

అటూ యిటూ ఏవైపునుంచి చూచినా శకుంతల గొప్ప చరిత్రవున్న కుటుంబానికి చెందినటు వంటిది. ఉభయవంశాలకీ వొకేవొక వారసు రాలు కావటంతో ఆ చరిత్రను చెరిగిపోకుండా కాపాడుకోవల్సిన బాధ్యత తనమీదే వుందని ఆమె అనుకొంటుంటుంది.

వస్తుతః ఆమె మంచిదే. కాకపోతే వంశ చరిత్రలవల్ల సంక్రమించిన అతిశయం మాత్రం ఆమెలో అణువణువునా పుష్కలంగా కన్పిస్తుంటుంది.

సిరిసంపదల్ని, డాబు దర్జాలను గురించి చెప్పుకోవాల్సి వచ్చినప్పుడు తన పుట్టింటి చరిత్రను; దేశసేవను, త్యాగ నిరతిని వుగ్గడించాల్సి వచ్చినప్పుడు అత్తవారి వంశ చరిత్రను వల్లించటం ఆమెకు అలవాటైన రివాజు.

ఆమె మామగారు, ఆయన తండ్రిగారు స్వాతంత్ర్య సమరంలో సిరిసంపదల్ని, భోగ భాగ్యాలను తృణప్రాయంగా అర్పించారని ఆమె చెప్తుంటుంది. ఏం చెప్పినా వుదాహరణలను కోకొల్లలుగా దొర్లిస్తుంటుంది.

"మా వారు మాత్రం? ఆయన—నేతాజీ సుభాష్ చంద్రబోస్ పేరు విన్నావా నువ్వు? గొప్ప దేశభక్తుడులే. దేశానికి వీరోచితంగా స్వాతంత్ర్యం సంపాదించటానికి సైన్యాన్ని తయారుచేశాడు. అదుగో ఆ బోస్ బాబుగారి శిష్యుడు మా ఆయన. రంగూన్ నుంచి జపాన్ దాకా మావారూ బోస్ బాబుగారూ వొకే విమానంలో ప్రయాణించారుకూడా. మావాడు పుట్టేక ఆయన పేరే పెట్టుకొన్నాం—"

నలభై ఏళ్ళన్నా శకుంతలకు నిండకముందే భర్త చనిపోయాడు. అప్పటినుంచీ ఆమె పుస్తకాలతో స్నేహం చేసింది. యివాళ ఆమె అన్ని వార, మాసపత్రికలు, సీరియల్స్‌తోసహా చదువుతుంది. అచ్చయిన ప్రతి నవలా ఆమె కొని జాగ్రత్తగా భద్రపరుచుతుంది. అయినా వొక్కదాన్ని గురించి వొక్క మంచిముక్క ఆమె నోటినుంచి రాదు.

"ప్రేమ! ప్రేమ! యీ కాలపు పిల్లలకు ప్రేమనుగురించి ఏం తెల్సునండీ? ప్రేమను గురించి చెప్పుకోవాలంటే మా వారిని గురించే చెప్పుకోవాలి. అందాకా ఎందుకు? మాది ప్రేమ వివాహం. చిన్నప్పటినుంచి బంగారు పళ్ళేలలో తిని, తివాసీలమీది నడిచినదాన్ని. మావారి తండ్రిగారేమో ఆస్తంతా దేశంకోసం త్యాగం చేసేసేరు. అయినా వారి సంపదను, సుఖాలని గురించి వొక్కక్షణం ఆలోచించానా నేను? ప్రేమ-ప్రేమ. అంతే, మా నాన్నతో చెప్పేను. ఆయనమాత్రం? మొదట్లో ఆశ్చర్యపోయినా మామగారి వంశచరిత్ర తెల్సుగనుక వెంటనే అంగీకరించారు. పెళ్ళయ్యాక మాత్రం? మా నాన్నగారు మాకు వొక్క లోటు రానిచ్చారా? పెళ్లయిన తర్వాత నాలుగు సంవత్సరాలు హనీమూన్‌లకని తిరుగుతూనే వున్నాం—"

శకుంతలకు బోసుబాబు వొక్కడే కొడుకు.

* 'మన చేతిలో రొట్టెముక్క వుందని కుక్క విధిగా మన మాట వింటుందని భావించడం వెర్రితనం—అలాగే మనుష్యుల విషయంలో కూడా. మన పరమైన ఆలోచనలు విధిగా సరైనవని భావించడానికి వీలులేదు. *

ఆమె పెంచి పోషిస్తున్న ఆస్తికి, చరిత్రకు కూడా వారసుడు.

బోసుబాబుది ఎర్రతోలు. అయితేనేం? అతడిని చూడగానే అందరికీ నవ్వు వస్తుందికాని, ప్రేమ కలగదు. రూపం అలాగైతే ఆరోగ్యం, మరీ అన్యాయం. గట్టిగా గాలికొస్తే ఎగిరి పోయేలాగుంటాడు. గట్టిగా గంట మాట్లాడితే గుండె ఆగిపోతుందేమో నన్నంత నీరసంగా వస్తుందతని మాట. అయినా లేనిదాన్నివున్నట్లు, వున్నది లేనట్లు వూహించుకొని మెలగటం అతని కలవాటు.

అంచేత అతను తాను పెద్ద అందగాడి ననుకొంటాడు. అద్దం ముందు కూచొని గంటల తరబడి అలంకరణలు చేస్తుంటాడు. ఒకవైపు మందులుమింగుతూనే, మరోవైపు తను మహమ్మదాలీ అయినట్లు పోజులు వేస్తాడు.


తల్లి మాటిమాటికీ వల్లించే తన వంశ చరిత్రలు వంటబట్టి నట్లుగా, అతనికి చదువు వంటబట్టలేదు. అంచేత చదువుకు పంగనామం చుట్టి యింట్లో తల్లితోపాటు నవలలు కథలు చదివి ఆమెతో సాహిత్య చర్చలు చేస్తుంటాడు.

"మా వాడు ఎంత చక్కటి విమర్శకుడనీ? చూడబోతే ఆర్. ఎస్. సుదర్శనానికి వారసుడయ్యేలాగున్నాడు! ఆ సంయక్ దృష్టి, వ్యక్తీకరణలో వాడి — అబ్బో ." అంటూ కొడుకును తల్చుకొని మురిసిపోతుంటుంది శకుంతల.

కొడుక్కు చదువు అబ్బలేదన్న చింత ఆమెకు వున్నట్లే కనబడదు.

"ఏం చదువుల్లెద్దురూ? కూడు బెట్టేనా? గుడ్డ నిచ్చేనా యీ చదువులు? పోనీ యింత లోకజ్ఞానమన్నా వస్తుందా అంటే అదీలేదు. బుర్ర కరాబుచేసే యీ చదువులువద్దని నేనే మాన్పించేశా? డిగ్రీలు లేకపోతేనేం? మావాడి తోపాటుగా యింగ్లీషు మాట్లాడే వాళ్ళెంత మంది వున్నారు? రోజూ 'హిందూ' పత్రిక చదవందే అన్నానికి లేవడు. యింగ్లీషులో తెలుగు సాహిత్యంమీద వ్యాసం వ్రాస్తున్నాడు. రాసేక 'టైమ్' పత్రికకు పంపటమా 'యిలస్ట్రేటెడ్ వీక్లీ'కి పంపటమా అన్న ఆలోచనలో వున్నాడు ప్రస్తుతం' అంటూ గొప్పలు చెప్పుకొంటుంది.

తెలివి తేటలు పైకి కన్పించేవికాదు కనుక



ఏమోలే అనుకోవచ్చు. కానీ అందరికీ స్పష్టంగా కన్పించే కొడుకు అందాన్ని, ఆరోగ్యాన్ని గురించి కూడా వొకరు అడగకుండానే వర్ణించి గొప్పలు చెప్తుందామె.

“మా వారిని నువ్వు చూడలేదు కాని చెల్లెలా బ్రతికుంటే, తప్పక నువ్వు ఆయన్ని ప్రేమించే దానివి. నన్ను పెళ్ళిచేసుకోక ముందు ఆయన్ని ఎంతమంది చేసుకోవాలని ప్రయత్నించారను కొన్నావ్? బోసుబాబుగారి సైన్యంలో వుండగా వో అమ్మాయి ఆయనంటే పడి చచ్చేదిట. పెళ్ళికూడా చేసుకొందామనుకొన్నాట్ట. కానీ నన్ను చూచాక అవన్నీ మర్చిపోయారనుకో. పెళ్ళయ్యాక మాత్రం? ఆయన్ని ఆడపిల్లల కళ్ళనుంచి కాపాడలేక నేను చచ్చేదాన్ననుకో. యిక నా సంగతి చెప్పుకోకూడదు కాని, మా బోసుబాబు పుట్టేక కూడా నాకు ఎవరెవరినుంచో ‘లవ్ లెటర్స్’ వచ్చేవి. కాని మా వంశాలు ఎలాంటివి? నిప్పులాంటివి. ఆయనకు ఆ వుత్తరాలు చూపిస్తే పకపకా నవ్వేవారు. ‘అది వుత్తరాలు రాసిన వాళ్ళ తప్పుకాదే శకూ. నిన్ను యింత అందంగా పుట్టించిన ఆ బ్రహ్మదేవుడిది—’ అని అనేవారు. చోద్యం కాని మా యిద్దరికీ పుట్టిన బిడ్డ కురూపి ఎలాగవుతాడమ్మా? అందులోనూ మా బోసుబాబు మా యిద్దరి ప్రేమ ఫలం. మా యిరువురిలోని మంచి అంశలన్నీ పుణికి పుచ్చుకొని పుట్టేడు. మా యిద్దరికీ వచ్చిన లవ్ లెటర్స్‌కు రెట్టింపు వుత్తరాలు యిప్పటికే వచ్చాయి వాడికి. బజార్లోకి వాడిని పంపించాలంటే నాకు భయమేస్తున్నదనుకో. ఏ పిల్ల తన్నుకుపోయి పెళ్ళి చేసుకొంటుందోనని హడలి చస్తున్నా. మా వంశానికి సరిపోయే సంబంధం వస్తే కాని వాడికి పెళ్ళిచేసే వీలు లేదాయె! ఏం చేయను చెప్పు?’

యిలా తన గొప్ప, తన వంశాల గొప్ప, కొడుకు గొప్ప వూహించుకొని వున్నవి లేనివీ కలిపి అస్తమానం చెప్పుకొన్నా, శకుంతలకు చీకులు, చింతలు, భయాలు, లేవను కోటానికి వీల్లేదు. అసలు ఆ చీకులూ చింతల్నీ, కొరతల్ని కప్పిపుచ్చుకోటానికే ఆమెకి యీ ధోరణి వుపయోగపడింది. అయితే యీ ధోరణి పెరిగే కొద్దీ అవీ పెరిగేయి.

అన్ని కొరతల్లోకి భయాల్లోకి ఆమెను ప్రముఖంగా వెంటాడుతున్న అంశం—బోసుబాబు పెళ్ళే!

అంత డబ్బున్నా ఆమె ఆశించినట్లు తన తాహతుకు తగ్గ సంబంధం కొడుక్కి వొక్కటీ రాలేదు. మాటల మధ్యలో ఆమే కదిలించి సూచన లిచ్చినా తమ పిల్లల్ని కొడుక్కి యివ్వటానికి ఎవరూ ముందుకు రాలేదు.

తను వూహించుకొన్న తాహతును తగ్గించుకొని కోడలుకోసం ప్రయత్నించిందామె. మధ్య తరగతి వాళ్ళుకూడా ఆమె మాటలకిలొంగలేదు.

యిదిలా వుండగా బోసుబాబు ఆరోగ్యం రోజురోజుకీ క్షీణించసాగింది. ఆరోగ్యం క్షీణించే కొద్దీ అతనికి పెళ్ళిచేసుకోవాలన్న ఆరాటం కోరిక, తపన పెరిగిపోసాగింది.

ఆ సమయంలో అతనికో గొప్ప ఆలోచన వచ్చింది.

అమాంతం సరస్వతిని ప్రేమించి పారేశాడు!


* * *

చనిపోయిన తల్లికి వారసురాలుగా సరస్వతి తన పదో ఏట శకుంతల యింటికి పనిమనిషిగా వచ్చింది. వచ్చేనాడేకాదు—యిప్పటికీ ఆమెకు ‘ఓ’కు ఎన్ని వంకరలో తెలియవు.

అయితే చిన్నతనంలోనే యింటి బాధ్యతలు నెత్తిన పడటంవల్ల, శకుంతల యింట్లో అంత చిన్నప్పటినుంచి పనిచేస్తుండటంవల్ల ఆమెకు ఏ చదువూ యివ్వనంత అనుభవం వచ్చింది. యిప్పుడామె మనుష్యుల్ని చదవగలదు. ఎంతటి వాళ్ళకీ జీవిత పాఠాలు చెప్పగలదు.

యివాళ సరస్వతి పద్దెనిమిదేళ్ళ యువతి. ఆమె అందం, చిరిగిన బట్టల్లోనుంచి చీల్చుకొని వచ్చి చూచేవారి కళ్ళను జిగేల్‌మనిపిస్తుంది. పొంగిపొర్లే యవ్వనపు వొంపులు ఆమె ధరించిన మాసిన బట్టల్ని అనుక్షణం యిస్త్రీ చేసి చూపిస్తుంటాయి.

ఆమె ఏనుగులా తినగలదు. ఒంటెలా పని




చేయగలదు. గుర్రంలా ఎప్పుడూ చలాకీగానే వుంటుంది.

ఆమె మాటల చాతుర్యం ఎంతటివారినీ ముగ్ధుల్ని చేస్తుంది. అవసరమైతే పూల బాణాల్లాంటి ఆ మాటల్నే వాడైన చురకత్తులుగా మార్చి వేడివేడి చురకలు అంటించగలదు.

అంతటి సరస్వతి శకుంతలకు గొప్పశ్రోత. ఆమె దృష్టిలో 'నోరు లేని అమాయకపు గొడ్డు!'

"నువ్వెట్లా బతుకుతావే పిచ్చిదానా—యింత నోట్లో నాలుకలేని మూగదానివి!" తరచూ శకుంతల చేసే యీ వ్యాఖ్యనుబట్టి సరస్వతి శకుంతల సాన్నిధ్యంలో అనుసరించే ఆ విధానాన్ని అర్థం చేసుకోవచ్చు. యీ విధానం సరస్వతికి అచ్చొచ్చింది. అన్నివిధాలా చాలా లాభాలు తెచ్చిపెట్టింది.

ఆ యింటి బయట, బొడ్డూడనికుంకలని, మూతిమీద మీసం రేని కుంరలనికూడా సరస్వతి అందం పిచ్చెక్కిస్తున్నా, ఆ యింట్లోని యిరవై రెండేళ్ళ బోనుబాబు మాత్రం సరస్వతి అందాన్ని వయసును గుర్తించలేదెన్నడూ. అతని దృష్టిలో ఆమె పదేళ్ళ పనిమనిషి పిల్లే. ఆమె వేసుకొనే మురికి బట్టలు, చేసే పనీ అతని కళ్ళకు నల్లటి తెరల్ని వేసేయి.

'ఏమే పిల్లా? ఏమిటా పనిచేయటం? వొళ్ళు పొగరెక్కుతున్నదా' అని అంటూ అస్తమానం తన ఆధిక్యతను ఆ పిల్ల ముందు ప్రదర్శించుకోవటంతోటే సరిపోయిందతనికి. దానికితోడు సరస్వతికూడా అతడినెన్నడూ వయసొచ్చిన యువకుడిగా భావించినట్లు కన్పడదు. పైటపైకి సరుకోటం, కొరచూపులు చూడటం, చిరునవ్వు నవ్వుతూ తల వంచుకొని సిగ్గు నటించటం లాంటి చర్యలను ఆమె ఎన్నడూ అతనిముందు ప్రదర్శించలేదు.

పదేళ్ళప్పుడు ఆ యింటికొచ్చిన కొత్తల్లో తనకన్న నాలుగైదేళ్ళు పెద్ద అయిన అతడి రూపాన్ని, ధోరణిని చూచి ఆమె అతడికి 'ఎర్రకోతి' అని మనసులో నామకరణం చేసింది. అతడిలో వయసు పెరుగుదలను ఆమె గుర్తించింది. అయినా అప్పటికీ యిప్పటికీ ఆమె దృష్టిలో అతడు ఎర్రకోతే!

'నా తండ్రీ. నీకే అన్నీ వుంటే పట్టపగ్గాలుండేవా? అందుకే భగవంతుడు నిన్నింత అష్టావక్రుడిగా పుట్టించాడు నుందులమీద బతికేలా చేశాడు' అని ఆమె అతడి ధోరణి మితి మీరినప్పుడు మనసులో అనుకొంటుంది

—హేళనగా!

అలాంటి సరస్వతిని ఆ రోజూ బోసుబాబు మామూలుగానే చూచాడు.

'యింత వెర్రిముండవైతే ఎలాగే? పండక్కి చీరె కొనుక్కోటానికి డబ్బు అడగటానికి ఇంత భయమా? రేపు నీ మొగుడిదగ్గరా యిలా భయపడ్తూ కూర్చుంటే దిగంబర రచయిత్రివి కావాల్సివస్తుంది. నాకు తెల్సులే—నిన్ను చేసుకొనేవాడెవడోకానీ, వెధవ—మహా అదృష్టవంతుడు. నీచేత గుంజీలు తీయిస్తాడు..

అలవాటుగానే సరస్వతి యజమానురాలి ముందు తిరిగి మంచితనాన్ని అమాయకత్వాన్ని అభినయించింది. యింకాస్సేపు ఆమె మాటల్ని భరిస్తే చీరెకు డబ్బు చేతిలో పడ్డట్లే!

అయితే తల్లిమాటలు వింటూనే బోసుబాబు వులిక్కిపడ్డాడు! 'యీ పనిముండ అప్పుడే పెళ్ళీడుకొచ్చిందా?' అన్నట్లు చూచాడు.

చూచేకొద్దీ చూడాలనిపించింది. అలా చూచి చూచి చివరికి మనసులో ఆమె మురికిబట్టల్ని విప్పి దిగంబరంగాకూడా చూచుకున్నాడు. అలా దిగంబరంగానే ఆ మె చే త గుంజిళ్ళుకూడా తీయించాడు.

అతనిలో పురుషత్వం విజృంభించింది. అదోరకమైన ఆనందం!

'పెళ్ళి చేసుకొంటే యీపాటికి అరడజను మంచి పిల్లల్ని కనేలా ఎదిగేవు. ఏంలాభమే? నేనుగనుక గ్రహించి నిన్ను జాగ్రత్తగా ఇంట్లో పిల్లలా చూచుకొంటున్నాను. మరోదైతేనా 'నోరులేని మొద్దు నాకెందుక'ని ఎప్పుడో నీకు వుద్వాసన చెప్పేదే' సరే. వో యాభై చాలుతుందా చీరెకూ? చాల్లే. వంద రూపాయలవి పెళ్ళినాడు కడుదులే' అంటూ బీరువా దగ్గరకు నడవబోతూ కొడుకును చూచింది శకుంతల.

'విన్నావుట్రా! యీ మూగముండ కోరిక'.

'విన్నానమ్మా. వొంద రూపాయలివ్వు. మంచి చీరె కొనుక్కొంటుంది' బోసుబాబు సరస్వతిని వందరూపాయల చీరెలో వూహించుకొంటూ దర్జాగా అన్నాడు.

'చూచావుటే! మా వంశమే అలాంటిది. వాడి తాత. తండ్రి ఎక్కడికి పోతాయి నా తండ్రికి ఆ గుణాలు! చేతికి ఎముకల్లేనట్లు దానధర్మాలు చేసేవారనుకో!' అంటూ కాస్సేపు వంశ చరిత్రచెప్పి ఆమె చేతిలో పందరూపాయలు పెట్టి అంది గొప్పగా 'అసలు నీ తిక్క కుదరాలంటే మా బోసుబాబులాంటివాడు నీ మొగుడు కావాలే. వాడిదంతా మా ఆయన పోలికే. రాళ్ళనుకూడా మాట్లాడింప చేయగలరు. నువ్వో లెక్కా?'

సరిగ్గా ఆ సమయంలోనే అతనామెను ప్రేమించేసేడు!

* * *

బోసుబాబు మొదట్లో సరస్వతిపట్ల తన ప్రేమను చాలా సున్నితంగా ప్రదర్శించాడు. ఆ సమయంలో అతడిని నవలల్లో సినిమాల్లో ఉదాత్త నాయకులు ఆవహించేవారు. ఆమెను పొగడటం, బహుమతులు యివ్వటం ఆమె కష్టమైన పనులుచేయబోతే వారించటం లాంటి పనులుచేసి ఆమెను ఆకర్షించ ప్రయత్నించాడు.

సరస్వతి అతని పొగడ్తలు వింది. బహుమతులు యిస్తే పుచ్చుకొంది. పనుచేసే కొన్ని పనుల్ని వారిస్తే చేయటం మానేసింది. అయినా అతడి ప్రేమను గుర్తించినట్లు కనబడలేదు. అతడి గొప్పతనాన్ని గుర్తించలేదు.

అయినా బోసుబాబు బాధపడలేదు. మొద్దుముండ. దానికి అంత తెలివితేట లెక్కడినుంచి వస్తాయి? తనే పూనుకోవాలి. పనిమనిషిని పండితురాలుగా తీర్చిదిద్దాలి. దానికి ప్రేమ స్వరూపం తెలియబర్చాలి.

పద్ధతి మార్చాడు. ఉదాత్త నాయకుడు కాస్తా చిలిపి హీరో అయ్యాడు. పుస్తకాల్లో, సినిమాల్లో కొన్ని డైలాగుల్ని వప్పజెప్పి ఆమె ముందు చెప్పేడు. క్రమంగా సరస్వతి కన్పిస్తే చాలు—వెకిలి వేషాలు, మాటలు, నవ్వులు!

సరస్వతి కొంతకాలం అతని వేషాల్ని సహించింది. కానీ క్రమంగా అతని ప్రేమ లాగానే, ఆమె చిరాకుకూడా బాహాటంగా బట్టలిప్పుకోసాగింది.

తను ప్రేమించాను అనగానే సరస్వతి వచ్చి

తన వళ్ళో వాలుతుందని ఆశించిన బోసుబాబుకు యిది ఆశాభంగమే అయింది. అయినా బాధ పడలేదు. సహనం తెచ్చిపెట్టుకొని ఆలోచించాడు. సత్యం గోచరించింది.

ప్రేమించా నంటున్నాడేకాని తను పెళ్ళి చేసుకొంటానని ఎన్నడూ అనలేదు. ధనవంతులు పేదల్ని ప్రేమించేది సాధారణంగా కామతృప్తి కోసం. అది తీరగానే పేదపిల్లల్ని తిరస్కరించిన ఘట్టాలు నవలల్లో సినిమాల్లో కోకొల్లలు. తన ప్రేమా అలాంటిదేనని సరస్వతి అనుకొంటూ వుండవచ్చు.

అలా జ్ఞానోదయ మయ్యాక అతను మళ్ళీ ఉదాత్త నాయకుడయ్యాడు. వీరేశలింగం పంతులులా పోజుపెట్టి, వర్గ కుల రాహిత్య అవసరం గురించీ, నిమ్నజాతుల ఉద్ధరణ అవశ్యకత గురించి ఎంగిలి వుపన్యాసా లివ్వ సాగేడు.

సరస్వతికూడా మళ్ళీ మౌనాన్ని ఆశ్రయించింది. అతనెన్ని వుపన్యాసాలిచ్చినా ఓపిగ్గా వినేది. కాని అతడిని ప్రేమిస్తున్న జాడమాత్రం కన్పించలేదు.

యీ దాగుడు మూతల ఆటతో విసిగిపోయాడు బోసుబాబు. వోరోజు సరస్వతిని నిలేసేడు.

'సరూ. నిన్ను ప్రేమిస్తున్నాను. గుర్తించ లేదా యింకా?'

సరస్వతి అలవాటయిన రీతిలోనే మాట్లాడ లేదు.


"నా వంశ చరిత్రలు నీకు తెల్సు. మా గొప్పతనం తెల్సు. మాకున్న సిరిసంపదలు, హోదా కూడా తెల్సు. యిన్ని తెల్సికూడా నేను నిన్ను-మా యింట్లో పనిపిల్లవైన నిన్ను ఎందుకు ప్రేమించాననుకొంటున్నావ్?"

సరస్వతి మౌనాన్ని కాస్త సడలించి సన్నగా నవ్వింది.

'నీకు తెలియదు. నువ్వు వూహించలేవు. నీ అందాన్ని చూచి అని నువ్వు అనుకొంటున్నావ్? అవునా? కానీ కాదు. అలా నువ్వనుకోటం నీ అజ్ఞానానికి, మూర్ఖత్వానికి నిదర్శనం, నీకన్నా అందగత్తెలు-ఆ మాటకొస్తే నేను కావాలనుకొంటే సినీతారలే నన్ను పెళ్ళి చేసుకొంటారు. మా అంతస్తు, తాహతుకు

(వి)చిత్ర విజ్ఞానం

రాక్షస ఏనుగులు(Mammoths) ఒకప్పుడు భూమి మీద సంచరించాయి. ఈజాతి సుమారు 20 వేల సంవత్సరాల క్రితం విలుప్తం చెందింది. ఈ ఏనుగుల అవశేషాలు ఇప్పటికీ పలు ప్రదేశాలలోమాత్రం దొరికాయి. ఈ మధ్య రష్యాలోని షాంగ్రిన్ నదీ తీరంలో యీ ఏనుగు అస్థిపంజరాన్ని పురావస్తుశాఖవారు వెలికి తీశారు. ఇంతవరకు దొరికిన వాటిల్లోకెల్లా యిది చాలా పెద్దది. వంకర తిరిగిన దీని దంతాల మొదలు—కొసల మధ్య దూరం మూడు మీటర్లు!



తగ్గ అందగత్తెల అప్లికేషన్లు నా దగ్గర బోలెడున్నాయి. వాళ్ళందర్నీ కాదని అంట్లు తోముకొనే నిన్ను ప్రేమించానంటే-అది నా గొప్పతనానికి నిదర్శనం. నా వంశచరిత్ర యొక్క గొప్పతనానికి నిదర్శనం.' అన్ని మాటలు కాస్తంత ఉద్రేకంగా మాట్లాడేసరికి బోసు బాబుకు అలుపు వచ్చింది. రొప్పసాగేడు. ఆ స్థితివస్తే అతను వేసుకోవాల్సిన మందు తీసుకొచ్చి సరస్వతి అతనికిచ్చింది.

'థేంక్స్' అంటూ పుచ్చుకొని తాగేక కాస్త వోపిక వచ్చింది.

'కొన్ని సినిమాల్లో ధనిక హీరోల్లాగా నిన్ను సమయానికి మోసం చేస్తానని భయపడ్తున్నావు కదూ? అలా ఎన్నడూ జరగదని అభయమిస్తున్నాను సరూ. నిన్ను ప్రేమిస్తోంది పెళ్ళిచేసుకోటానికి. నిన్ను నేను పెళ్ళి చేసుకుంటాను సరూ—' ఉద్వేగంగా అంటూ ఆమెవైపు చూచాడు. అతనాశించినట్లు ఆమె నివ్వెరపోయి అతనివైపు చూడలేదు. ఆమె మొహం కోటిసూర్యుల కాంతితో వెలగలేదు. 'బాబుగారూ నేనెంత అదృష్టవంతురాలిని. మిమ్మల్ని తప్పుగా అర్థం చేసుకొన్నాను. నన్ను క్షమించండి బాబుగారూ' అంటూ అతని కాళ్ళమీద వాలలేదు.

మామూలుగానే వింటోంది; అయినా అతని వూపు ఆగలేదు.

'నన్ను నువ్వు అర్థం చేసుకోలేవు సరూ. నీకాశక్తిలేదు. నువ్వు నా మాటల్ని నమ్మలేవు. కానీ యిది నిజం. నా తండ్రి, తాత, ఆయనతండ్రి, గొప్పదేశభక్తులు. దానమూర్తులు, త్యాగశీలురు. నా తల్లి, తార, ఆమె తండ్రి భోగభాగ్యాలలో పుట్టి పెరిగేరు. దానధర్మాలకు పెట్టింది పేరు. నేను వారందరికీ వారసుడిని. నాలో వారి ఆ యా గుణాలన్నీ వున్నాయి. కానీ వారిలో లేని గుణాలు కూడా కొన్ని వున్నాయి. వాటిని చరిత్ర గుర్తించి తీరాలి. నాకు పేదలపట్ల ప్రేమ, జాలి, కరుణ. నేనో గొప్ప సంస్కర్తను కావాలి. హెచ్చు తగ్గుల తారతమ్యాలను తుడిచివేయాలి. కులాలను రూపుమాపాలి. అందుకు మన పెళ్ళి మొదటిమెట్టు సరూ. ఏమంటావ్?' అంటూ అతను అంతులేని ఆవేశంతో ఆమె చేతుల్ని పట్టుకొని తన గుండెల మీదకు లాక్కోబోయాడు.

ఆమె చేతులు కదలనన్నా కదలలేదు. అతను మాత్రం ఆ వూపుకు వొరిగి పడబోయాడు.

సరస్వతి నవ్వుతూ అతడిని పడకుండా పట్టుకొంది. మరో డోసు మందు నిచ్చింది. కూర్చొపెట్టింది.

'ఏమంటావు సరూ?' అతనీతడవ రొప్పుతూ నీరసంగా అడిగేడు.

'సెప్తే యింటారా బాబూ? తవరు నన్ను మోసం సెత్తారని నాకు బయంలేదు. నన్ను పెళ్ళి సేసుకుంటారు. ఎందుకంటే దానివల్ల మీకు మంసిపేరొస్తుంది. గొప్పోర్రై పోతారు-'

'అంతే కాదు సరూ. నా ప్రేమ—'

'అవును బాబూ. పేమ సంగతి మర్సేపోయా. తవరు నన్ను పేమిస్తన్నామన్నారు. దేన్ని పేమిత్తన్నారో ఎందుకు పేమిస్తన్నారో నాకు తెల్సు. కానీ నేను ఎవర్ని, ఎందుకు పేమిత్తన్నానో కూడా యినంకి బాబూ'

'సెప్పు సరూ.'

'యిప్పుడ్కాదు. రేపు సందేళకొస్తా. అప్పుడు సెప్తా'

* * *

బోసుబాబుకు ఆ రాత్రి నిద్రపట్టలేదు. కళ్ళు మూసుకోకుండానే కలలు;

దేశంలో పెద్దలంతా తనని అభినందిస్తున్నట్లు, తన ఫోటో పేపర్లో వచ్చినట్లు, తనని గురించి వ్యాసాలు వ్రాసినట్లు ప్రభుత్వం వారు తను చేసిన పనిని మెచ్చి ఏదో బిరుదు నిచ్చి సత్కరించినట్లు—ఏదో పదవి కూడా యివ్వబోతే తను తిరస్కరించినట్లు—

ఇదంతా, తాను సరస్వతిని పెళ్ళిచేసుకొన్నందుకు; పేదరాలు, విద్యావిహీనురాలు, పనిమనిషి అయిన తక్కువ కులం పిల్లని— యింత కుటుంబ చరిత్ర, ధనవంతుడు,

ఇంగ్లీషులో వ్యాసాలు రాయగల విద్యా వంతుడు, హెచ్చుకులంలో పుట్టిన తను పెళ్ళి చేసుకోటం మరి మాటలా?

'కొంపతీసి సరస్వతి పెళ్ళికి అంగీక రించకపోతే?'

కలల మధ్య యీ వూహ వచ్చినప్పుడల్లా అతని గుండె వేగంగా కొట్టుకొంది.

ఆశ—అనుమానం?

భరించలేక తల్లి దగ్గరికెళ్ళేడు.


విషయం వింటూనే శకుంతల ముందు కంగారు పడింది. కొడుకు వూహలు తెల్సు కొని తనూ ఆలోచించింది.

కొడుకు ఆరోగ్యం రోజురోజుకీ క్షీణి స్తోంది. చూస్తూ చూస్తూ కేవలం డబ్బుకెవరు పిల్లనిచ్చి పెళ్ళిచేస్తారు? ఒకవేళ ఎవరైనా ఆశపడి వచ్చినా వాడికి సేవలు చేస్తారా? సరస్వతి అవుతే కోడలైనా పనిమనిషిలాగే పడివుంటుంది.

ఆ మాటకొస్తే సరస్వతికేం తక్కువ? కాస్త నలుపనే కాని, మంచి చీరకట్టి అలం కరణ చేస్తే రవివర్మ సీతబొమ్మలా వుంటుంది..

కట్నాలు రాకపోవచ్చు. కానీ యీ పెళ్ళివల్ల తన వంశప్రతిష్ఠ ఎంత పెరుగుతుంది? తన కొడుకుతోపాటు తనుమాత్రం సంస్కర్తల జాబితాలోకి వెళ్ళదూ.

తను విధవల్ని పెళ్ళి చేసుకోకపోయినా, ఎవరికో చేయించినందుకే వీరేశలింగం పంతులుగారికి చరిత్రలో అంత స్థానంవుందే? మరి స్వయంగా తనే కులాంతర వివాహం చేసుకొని యువతకు మార్గదర్శి అయిన బోసుబాబుకు, వాడిని ప్రోత్సహించినందుకు తనకు, చరిత్రలో ఎంత స్థానం వుండాలి?



'నాకు తెల్సురా బోసూ. నువ్వు నా కొడుకువి కదూ? ఎప్పుడో యిలాంటి చరిత్ర పురుషుడి వవుతావని అనుకొంటూనే వున్నా. ఇవాళిటి మన యింటి పనిపిల్ల రేపటి నా కోడలు. నీ భార్య. ఎంతటి విప్లవాత్మకమైన మార్పు! నువ్వు సరస్వతినే చేసుకోవాలి. అంతే'

'కానీ సరస్వతి వొప్పుకొంటుందో లేదో నని భయంగా వుందే' అంటూ ఆమె అన్న మాటలు చెప్పేడు.

'ఒప్పుకోదూ? ఏం చేదు మేస్తోందా? నీకు తెలీదులే. సందేశకొస్తానంది కదా? చూస్తుండు. కొత్త పెళ్ళికూతురిలా తయారై వస్తుంది—'

'నాకూ అలాగే అన్పిస్తోందనుకో. కాని రేపటిదాకా, ఎందుకు గడుపుపెట్టినట్టు? పైగా ఎవర్నో ఎందుకు ప్రేమిస్తున్నానో చెప్తానందే'

శకుంతల కాసేపు ఆలోచించి గర్వంగా నవ్వింది.

'ఇంత అమాయకుడివేరా? మీ నాన్నా అంతే. అంతలోనే హీరో—అంతలోనే పసిపిల్లాడు! మొద్దుముండ, మూగముండ అని అనుకొన్నాను కాని సరస్వతి పొట్టలో చాలా ఆలోచనలున్నట్లున్నాయ్. భారతంలో యిలాంటిదే వో కథ వుందిలే. శంతన మహారాజు సత్యవతి అన్న బెస్తపిల్లను ప్రేమిస్తాడు. ఆ పిల్లతండ్రి దాశరాజు కూతుర్ని మహారాణిని చేయటానికి కండిషన్లు పెట్టాడు, తన కూతురుకు పుట్టిన బిడ్డలే రాజుకు వారసులు అయి రాజ్యం ఏలాలని! అలాగే రేపు సరస్వతి స్వయంగానో, లేకపోతే ఏనతండ్రి ద్వారానో అడగబోయేదదే. ఈ ఆస్తిలో సగం రాసియ్యమనో, లేకపోతే పూర్తిగా దానిపేర పెట్టమనో. ఒరేయ్ నువ్వు తొందరపడి మాట జారేవ్? యీ పేదోళ్ళున్నారే—వాళ్ళ ఆశకు అంతుండదు. డబ్బు రుచి మరిగితే వదలరు. పెళ్ళంటే చేసుకొంటాం కాని, ఆస్తి విషయంలో పూచికపుల్ల యివ్వకూడదు. పాచిపని చేసుకొనేదాన్ని ఎంతలో వుంచాలో అంతలోనే వుంచాలి. ఇది నా పుట్టింటి ఆస్తి. ఆ లిటిగేషన్లన్నీ నేను చూసుకొంటాలే. నేను ఎవరి కూతురిననుకొన్నావ్? అంతగా కాదూ కూడదంటే రాక్షసవివాహం చేయిస్తాలే'

ఆ తర్వాత పెళ్ళయి సరస్వతి పక్కలో వెచ్చగా పడుకొన్నట్లు కలలుగంటూ హాయిగా నిద్రపోయాడు బోసుబాబు!

* * *

మర్నాటి వుదయం సరస్వతి పనిలోకి చెల్లెల్ని పంపించింది.


'ఈ బీదోళ్ళతో వచ్చిన తంటానే యిది. కాస్త అలుసిస్తే నెత్తినే ఎక్కుతామంటారు. జాలి తల్చినవాళ్ళనే భయపెడ్తారు. రూపాయ కంటపడ్తే ఇక వాళ్ళే తెలీదనుకో. ఇక అది శకుంతలమ్మ కోడలయిపోయినట్టే కులుకుతుంది. గుడిసెలోవున్నా మనపోకిళ్ళేపోతుంది. చూడొరేయ్. పిల్ల—పెళ్ళి— సంస్కర్తగా పేరుప్రఖ్యాతులు—చరిత్రలో స్థానం—యింత వరకూ బాగానేవుంది. కాని ప్రేమంటూ పెళ్ళాన్ని నెత్తికెక్కించుకోకు. అసలే ఆడది—అందులోనూ చరిత్ర లేనిది-కరుచుకు తిరిగితే అంట్లు తోమినట్లు నిన్ను నన్నూ తోమిపారేస్తుంది. ఇది చరిత్ర చెప్పే సత్యం. గుర్తుంచుకో?'

తల్లి మాటలకు ఎప్పుడూ తాళంవేసే బోసుబాబుకు యిప్పుడామె మాటలు రుచించ లేదు. 'సిగ్గుపడి వుంటుందిలే—' అన్నాడు కాస్త చిరాగ్గా.

శకుంతలకు కొడుకు మాటల్లో సత్యం కన్పించింది. 'నా కొడుకెంత రసికుడు?' అని అనుకొంటుండగా మొగుడు గుర్తుకొచ్చి ముడుచుకుపోయింది.

బోసుబాబు ఎదురుచూస్తున్న సాయంకాలం రానేవచ్చింది. వందరూపాయాల తెల్లచీరలో వెన్నెల్లా మెరిసిపోతూ వచ్చింది సరస్వతి. సినిమాలో శోభనంనాటి పెళ్ళికూతురిలా కాకపోయినా బాగా అలంకరించుకొంది. తన వక్షస్థలాలంత ఎత్తున సిగలో మల్లెపూల దండ తురిమింది.

శకుంతల కొడుకువైపు గర్వంగా చూసింది. అతడు సరస్వతిని దాహపు కళ్ళతో తాగే




స్తున్నాడు. 'దాని అవయవాలు ఎంత బలంగా వున్నాయి? నల్లటి చర్మంవెనుక నున్న కండరాల వంపుసొంపులు ఎంత అందంగా వున్నాయి? వాటిని వొక్కసారి స్పృశిస్తే?' అతని వయసు ఆవేశపడింది. అయితే ఆ ఆలోచన మాత్రంగానే అతనికి అలా పొచ్చేసింది.

'మా వాప్పుడే. మా బోసుబాబుదంతా వాడి తండ్రిపోలికన్నానా? ఎంతటి ఆడదాన్నీ యిట్టే లొంగదీసుకొనే వాడాయన. ఇప్పటికే ఆయన్ని తల్చుకొంటేనే చాలు నా శరీరం పులకించిపోతుంది. మనసు ఎక్కడికో తేలిపోతుంది. అప్పుడే ఏమయిందిలే. వాడి తడాఖా రేపు పెళ్ళయితే చూస్తావుగా?' అంటూ కొడుకుగొప్ప, తనగొప్ప, తన వంశపుగొప్ప వర్ణించుకొని చివరికి అంది. "పాచిపని చేసుకొనే పనిముండవి—క్షణంలో నీ అదృష్టం ఎంత పుచ్చిందే?"

'అవునండి నేనదురుట్టవంతురాలినే' అంది సరస్వతి సన్నగా నవ్వుతూ.

'అదృష్టవంతురాలినని గర్వపడిపోకు. నీ చరిత్ర గుర్తుంచుకో. మా చరిత్ర మంత్రంలాగా ఎప్పుడూ వల్లిస్తుండు. అతిశయాలు పెంచుకోకు. అణుకువుగా పనిమనిషిలాగే మెసలుకో. బాగుపడ్తావ్? తెల్సిందా?'

సరస్వతి యీసారి గంట వాయించినట్లు గలగల నవ్వింది. వాకిట్లోకి వెళ్ళి ఓ వ్యక్తిని వెంటబెట్టుకొని వచ్చింది.

ఆరడుగుల ఎత్తు మనిషి అతడు. ఎవరో పసిగట్టుకొని అతని శరీరానికి తారును పెయింట్ చేసినట్లుంది. సముద్రంలో చిన్నిచిన్ని కొండల్లా అతని శరీరంలోని కండలు మాసిన బట్టల్లో నుంచి పైకి పొడుచుకువచ్చి గర్వంగా కన్పిస్తున్నాయి. నల్లతుమ్మచెట్టు ముళ్ళలా నెత్తి మీద జుట్టు నిక్కబొడుచుకొనివుంది. మూతి మీద మీసాలు నల్లటిత్రాచు పాముల్లా మెలిదిరిగి వున్నాయి. తుమ్మల్లో పొద్దుకూకుతున్నట్లు మొహం జిడ్డోడుతూ వుంది. అరచేతులు ఆకు రాళ్ళలా, పాదాలు ఆంబోతు గిట్టల్లా వున్నాయి.

అతడిని చూస్తూనే యముడిని చూచినట్లు బెదిరిపోయాడు బోసుబాబు. ఏదో అసహ్యమైన పదార్థాన్ని చూచినట్లు అతడిని చూస్తూ 'ఎవడే వీడు?' అంది శకుంతల తిరస్కార ధోరణిలో.

"నేను మనవు సేసుకోబోతున్న మగాడు యీ దేనండి"

"ఏంటీ?!"

"ఆడికి డబ్బులేదు. జబ్బులేదు. సదువులేదు సెరిత్రంటారా తవరు అది అసలులేదు"

"ఓసిముండా? ఎన్ని కొమ్ములొచ్చాయే నీకు? పిల్చి పెళ్ళిచేసుకుంటానంటే తీవరమయిందా నీకు? నీల్గుతున్నావ్? అన్నీవున్న మావాడికన్నా ఏమీలేని ఆ తుమ్మమొద్దు నచ్చాడా నీకు? అవున్లే? పంది మురికి గుంటలో పొర్లాడుతుంది కాని పన్నీటి స్నానాలకు యిష్టపడుతుందా? పుల్లిస్తరాకులు నాకే వూరి కుక్కలకు పంచభక్ష్య పరమాణ్ణాలతో పనేమిటి?'' కోపంతో అని యిక మాటలు రాక ఆగిపోయింది శకుంతల.

ఓ క్షణం నిశ్శబ్దం!

"మీ రిట్టా మాట్టాడ్తారని నాకు తెల్సునమ్మగోరూ. అది మీ తప్పుకాదు. మీ డబ్బు తప్పు. మీ సెరిత్ర తప్పు. మీకు సెరిత్ర డబ్బుతో వచ్చింది. అంసేత తళుకుజాస్తి. మా సెరిత్ర కష్టంతో కట్టుకొంటున్నది. అంసేత ఎప్పుడూ కన్నీళ్ళతో నానుతుంటుంది.

"అమ్మగోరూ. వో యిసయం సెప్పిపోదామని వచ్చా. డబ్బు-డబ్బు యిచ్చే గొప్పతనం శాశ్వోతం కావు. అట్టా వొచ్చిన సెరిత్రను నిలబెట్టుకోటానికి ఎప్పుడూ డబ్బు కరసుసేస్తూనే వుండాలి. కానీ ఆడి కండల్లో వున్న ఆస్తి శాశ్వోతం. కష్ట పడగలిగినోడే నిజమైన గొప్పోడు. ఆడి సెరిత్రే గొప్పది."

"ఛీ! నాకు ధర్మపన్నాలు చెప్పేటంత జాణ వయ్యావా? అయినా పేదదానివని జాలిపడి, నిన్నుద్ధరించాలని గొప్పకుపోయి నిన్ను ప్రేమించిన మా వాడినవాలి. యింకా నయంకదూ? ఆ పెళ్ళికూడా చేసుకొని మా పరువుప్రతిష్టను గంగలో కలిపేడుకాదు. మా వంశ చరిత్రను కలుషితం చేసేడుకాదు."

"పేమా! అవునండమ్మగోరూ. ఆ సంగతి మర్సేపోయా. ఏటి మీరు పేమింసేది? మీ డబ్బును, గొప్పని, సెరిత్రను! నా సేకిరీని, నల్లిలా పడివుండే నా గుణాన్ని పేమించటం డబ్బున్న వోళ్ళకేం తెల్సమ్మా? పేర్లెన్ని పెట్టుకొన్నా ఆళ్ళు ఎప్పుడూ పేమించేది—ఆళ్ళ నాళ్ళే! పేదోళ్ళని పేమించటం కల్లోనిమాట! పేమను సూడాలంటే ఆడి గుండెల్లోకి తొంగి సూడాలి. వో నిముసం ఆడి గుండెలమీద వాలితే పేమసేసే శబ్దాలు యినొచ్చు. అందుకే

మినీకథ

# పిట్టపోరు ...పిట్టపోరు

నా ఎరియర్ బిల్లుని (బకాయిపడ్డ జీతం బిల్లుని) ప్రత్యేకంగా దగ్గరుండి పాస్ చేయించుకోవాలనే సదుద్దేశ్యంతో ఆడిట్ ఆఫీసర్‌కి ఫుల్ నమస్కారం కొట్టి వినయాన్ని వదనానికి అతికించి సర్కస్‌లో సీసాపై నించున్న ఏనుగులా నించున్నాను. ఆయన నాతో మాట్లాడకుండా నా బిల్లుని కుడివైపు నుంచి ఎడమకి, ఎడమనుంచి కుడికి, చూసి చూసి, ఏమీ పాలుబోక, ఫాన్ తిరుగుతున్నా వుక్కబోసి, ఆ బిల్లుని బోర్లేసి తిరగేసి మరగేసి, చికాకేసి, తల గోక్కుని రెండు పేలు కుక్కకుని 'అరేయ్ అకౌంట్స్ ఆఫీసర్ చిక్కావురా-' అని అర్జంట్‌గా ఆనందపడి గిబగబా ఏదో బిల్లుమీద బరికేసి ట్రేలో పడేశాడు. ఆయనతో మాట్లాడే క్లైంటేక ఆయన బిల్లుపై గీకిన పదాల్ని నెమరువేసుంటూ మా సెక్షన్‌కి వెళ్ళాను.

'ఈ బిల్లులో రెండూ ప్లస్ రెండు నాలుగు అని వేశారు. కాని ఈ బిల్లుదారునకి సప్లమెంటరీ అలవెన్సు (అనుబంధ భృత్యం) నెలకి రెండు రూపాయలు చొప్పున రెండు నెలలకి రావాలి. అంటే రెండూ యింటూ రెండు అని వేయాలి. కాబట్టి ఎకౌంట్స్ ఆఫీసర్ ఈ బిల్లులో కూడిక బదులు గుణకారం

చూపించవలెను. తప్పు సరిచేసి బిల్లుని పంప గలరు

ఆ బిల్లుని చూడగానే అకౌంట్స్ ఆఫీసర్ ఆకాశమంత ఎత్తు ఎగరబోయి గదిలో సీలింగ్ ఫాన్ వుందని తల తెగుతుందని, భయపడి నా మీద విరుచుకుపడ్డాడు. "ఆ ఆడిట్ ఆఫీసర్ నాకు లెక్కలు చెప్తాడా? నేను జవాబు రాస్తాలే వెళ్ళు—" అని రెండు నెలలు ఆయన నా బిల్లుని టేబిల్ మీద పడుకోబెట్టి చివరికిలా రాశాడు.

"రెండు అంకెల్ని కూడినా, హెచ్చవేసినా ఫలితం వొకటే కాబట్టి ఈ బిల్లు పాస్ చేయ గలరు...."

బిల్లుని చూడగానే 'లో బి.పీ.' అడ్డురాగా ఆడిట్ ఆఫీసర్ వో నెలరోజులు తరువాత ఈ విధంగా రాశాడు.

"రెండు అంకెల్ని కూడినా; గుణించినా వొకే ఫలితం రాదు. ఉదాహరణకి మూడూ యింటూ మూడు తొమ్మిది. మూడూ ప్లస్ మూడు ఆరు. కాబట్టి బిల్లు సరిచేసి పంప గలరు."

తిరిగి వచ్చిన బిల్లుని చూడగానే ముందు కోపం తెచ్చుకొని ఆ తరువాత నవ్వుకుని అకౌంట్స్ ఆఫీసర్ యిలా రాశాడు. "ఏ అంకెనైనా రెండుచే గుణించినా, ఆ అంకెని రెండుసార్లు వేసుకుని కూడినా ఫలితం వొకటే కాబట్టి ఈ బిల్లుని పాస్ చేయగలరు."

నాకకే దగ్గులు నేర్పుతావా? ఈ ఆడిట్ ఆఫీసర్ ముందా నీ కుప్పిగెంతులు అని అను కుని బిల్లుమీద ఈ విధంగా బరికేశాడు ఆడిట్ ఆఫీసర్. "సున్నాని రెండు పెట్టి హెచ్చేస్తే సున్నా. కాని సున్నాకి రెండు కూడితే రెండూ. కాబట్టి బిల్లులో తప్పు సరిచేసి పంపగలరు."

"సున్నా అంకె కాదు. దానికి విలువలేదు. బిల్లుని పాస్ చేయగలరు."

"సున్నా అంకె కాని పక్షంలో దానికి విలువ లేని పక్షంలో వొకటి ప్రక్కన సున్నా వేస్తే పది ఎందుకవుతుంది? కాబట్టి బిల్లులో తప్పు సరిదిద్ది పంపగలరు."

"సున్నాకి వొంటరిగా విలువలేదు. అంకెలతో కలిస్తే విలువ వస్తుంది. ఎలాగంటే అకౌంట్స్ డిపార్టుమెంట్ లేకపోతే ఆడిట్ డిపార్టుమెంట్ వుండదు. దాని తాలూకు ఆఫీసర్లు వుండరు. కాబట్టి బిల్‌పాస్ చేయగలరు."

"హద్దుమీది రాసిన అకౌంట్స్ ఆఫీసర్ గారి రిమార్క్స్ జనరల్ మేనేజరుగారికి పంపు తున్నాను. దయచేసి పరిశీలించగలరు." అని ఆడిట్ ఆఫీసర్ నా బిల్లుని మేనేజరుగారికి పంపాడు.

మేనేజరు ఆ బిల్లుని, అకౌంట్స్ ఆడిట్ ఆఫీసర్ల విసుర్లని చదివి బిగ్గరగా నవ్వాడు. ఎక్కిళ్ళు వచ్చేవరకు నవ్వి చివరకిలా రాశాడు "సప్లమెంటరీ అలవెన్సు (అనుబంధ అలవెన్సు—) తాత్కాలికంగా రద్దుచేయబడి చాల కాలమయింది. దాని తాలూకు బాకీలు కూడా చెల్లించడానికి వీలులేదు. అకౌంట్స్ ఆఫీసర్ ఆడిట్ ఆఫీసర్ గమనించగలరు. వో సారి యిద్దరూ రూల్స్ చదువుకోగలరు." ☐

—'హరా'

---

ఆడిని ప్రేమించి పెళ్ళి చేసుకొంటున్నానమ్మా. లచ్చలిచ్చినా ఆడిని వదులుకోను. వస్తానండమ్మ గోరూ."

చెట్టాపట్టా లేసుకొని జంటగా వెళ్తున్న వాళ్ళిద్దర్నీచూస్తుంటే శకుంతల కన్ను కుట్టింది. గుండెల్లో మంట మరోసారి ఎగదన్నింది.

"చెప్పు తినే కుక్కలు! ఛీ" అంది.

అతడు చర్రున వెనక్కి తిరిగేడు. వురిమి నట్లు అన్నాడు.

"మరోమాటగూడా వుందమ్మోవ్? కుక్క కాటుకి చెప్పుదెబ్బ! అది గురుతుంచుకోండి."

సరస్వతి నవ్వింది. అతడి చేయి పట్టుకొని తీసుకెళ్ళింది.

శకుంతల వంశచరిత్ర మౌనంగాఏడ్చింది! ☐